**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది : 05.05.2024** **సమయం : 7:05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. కోవిడ్ కాలంలో ప్రతి ప్రాణాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుండగా.. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ లు, ప్రజల్లో అపోహలు సృష్టించాయని ప్రధానమంత్రి , బీజేపీ సీనియర్ నాయకులు నరేంద్ర మోదీ ఆరోపించారు.
2. ఆంధ్రప్రదేశ్ లో పోలవరం, హంద్రీనీవ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంమంత్రి, బీజేపీ నేత అమిత్ షా ఈ రోజు ఎన్నికల సభలో చెప్పారు.
3. ఛత్తీస్ గఢ్ దంతేవడా జిల్లాలో ఈ రోజు 35 మంది మావోయి స్టులు పోలీసులకు లొంగిపోయారు.
4. భారత్ లో ఆహార పదార్థా ల్లో పురుగు మందుల అవశేషాలను సాధారణం కంటే 10 రెట్లు ఎక్కువ అనుమతిస్తారని వచ్చిన వార్తలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది.
5. ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా మరికాసేపట్లో లక్నోలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, కోల్ కత్తా నైట్ రైడర్స్ తో తలపడతుంది.

PM UP CAMPAIGN:

లోక్ సభ ఎన్నికల మూడో విడత ప్రచారం ఈ సాయంత్రం ముగిసింది. 10 రాష్ట్రాలు , దాద్రా నగర్ హవేలీ, డామున్-డయ్యూ కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 నియోజకవర్గాల్లో మంగళవారం నాడు పోలింగ్ జరుగుతుంది. కోవిడ్ కాలంలో ప్రతి ప్రాణాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కృషి

చేస్తుండగా కాంగ్రెస్ , సమాజ్ వాదీ పార్టీలు ప్రజల్లో అపోహలు సృష్టించాయని ప్రధానమంత్రి , బిజేపి సీనియర్ నాయకులు నరేంద్ర మోదీ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్లోని ఇటావా జిల్లాలో ఎన్నికల సభలో మాట్లాడుతూ... ఆ సమయంలో ఈ పార్టీలు ప్రజలను రెచ్చగొట్టి అబద్దాలను ప్రచారం చేసేందుకు ప్రయత్నించాయని, తమ ప్రభుత్వం శాస్త్రవేత్తలు మహమ్మారి నిరోధానికి ప్రతి ప్రాణాన్ని కాపాడేందుకు కృషి చేస్తుండగా అడ్డు తగిలాయని ఆయన ఆరోపించారు. సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ స్వస్థలమైన ఇటావాలో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి, కాంగ్రెస్ పార్టీ, సమాజ్ వాది పార్టీ బంధుప్రీతికి పాల్పడుతున్నాయని, కొన్ని ప్రాంతాలు తమ వ్యక్తిగత ఆస్తులుగా భావిస్తాయని ఆరోపించారు. అనంతరం ప్రధానమంత్రి సీతాపూర్ లో ఒక ఎన్నికల సభ నిర్వహించి అనంతరం అయోధ్యలో రోడ్డు షో నిర్వహించేందుకు బయలుదేరి వెళ్లారు. మూడు కిలోమీటర్ల పొడవున అయోధ్యలో నిర్వహించే రోడ్ షో కంటే ముందు ప్రధానమంత్రి రాంలల్లా ఆలయంలో దర్శనం చేసుకుంటారు. బిజెపి సీనియర్ నాయకుడు, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈరోజు బదాయున్ జిల్లాలో రోడ్ షో నిర్వహిస్తారు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జ్ అవినాష్ పాండే తమ పార్టీ అభ్యర్థి తరపున ఎన్నికల ర్యాలీ నిర్వహిస్తుండగా సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఈరోజు అగ్రా జిల్లాలో ఎన్నికల సభలో ప్రసంగించారు.

**ఎస్.ఎస్.డీ**

**ANDHRA PRADESH-AMIT SHAH**

ఆంధ్రప్రదేశ్లోని హిందూపూర్ లోక్ సభ నియోజకవర్గంలో భాగంగా ధర్మవరంలో కేంద్ర హోం మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు అమిత్ షా ఈ మధ్యాహ్నం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో 80 కోట్ల మందికి ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచిత ఆహార ధాన్యాలు లభించాయని, 50 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఐదు లక్షల రూపాయల ఆరోగ్య భీమా లభించిందని ఆయన

చెప్పారు. 130 కోట్ల మందికి దేశంలో ఉచితంగా కోవిడ్ వ్యాక్సిన్ అందజేశామని కూడా ఆయన గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురాలేకపోయారని అంటూ అమిత్ షా.. చంద్రబాబు నాయుడు వంటి అనుభవజ్ఞులైన నాయకులు ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం కొత్త రాష్ట్రానికి పునాది వేశారని రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి వారిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం పోలవరం హంద్రీనీవా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాల సహకారం ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

**ఎస్.ఎస్.డీ**

**IMD WEATHER**

రేపటి వరకు తూర్పు భారతదేశంలోనూ దక్షిణ ద్వీపకల్ప రాష్ట్రాల్లోనూ తీవ్రమైన వేసవి వేడి కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ తెలియచేసింది. పశ్చిమ బెంగాల్ లో గంగా పరివాహక ప్రాంతాల్లోనూ బీహార్, ఒడిశా, కోస్తా ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈరోజు గరిష్ట ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యాయి. తమిళనాడు, రాయలసీమ, తెలంగాణలలో రేపు, ఎల్లుండి వేసవి వేడి అధికంగా నమోదవుతుంది. కర్ణాటకలో ఈనెల ఏడో తేదీ వరకు వడగాడ్పులు వీస్తాయి. ఈశాన్య భారతదేశంలో మాత్రం భారీ వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు పడతాయి.

**ఎస్.ఎస్.డీ**

**REV. IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్లో ధరమ్ శాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ జట్టు 168 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇంకొద్ది సేపట్లో లక్నోలోని ఏకాన క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్లో లక్నో సూపర్ జెయింట్స్, కోల్ కత్తా నైట్ రైడర్స్ తో తలపడుతుంది.

ఎస్.ఎస్.డీ

**REV. HIGH JUMP- USATF**

అమెరికాలోని అరిజోనాలో జరుగుతున్న యూఎస్ అథ్లెటిక్స్ పోటీలో మన దేశానికి చెందిన తేజస్విన్ శంకర్ పురుషుల.. హైజంప్ పోటీలో విజయం సాధించారు. జాతీయ రికార్డ్ హోల్డర్ అయిన తేజస్విన్ తన తొలి ప్రయత్నంలోనే రెండు పాయింట్ రెండు మూడు మీటర్ల ఎత్తున హైజంప్ చేసి ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ సిల్వర్ పోటీలో స్థానాన్ని సంపాదించుకున్నారు.

ఎస్.ఎస్.డీ

**BRAZIL FLOODS DEATH TOLL:**

**బ్రెజిల్ లోని రియో గ్రాండే దో సుల్ రాష్ట్రంలో కుండపోత వర్షాల కారణంగా మృతుల సంఖ్య 60కి పెరిగింది. వేలాదిమంది ఇంకా వరద ప్రాంతాల్లో చిక్కుకుని పోయారు. ఇంకో 67 మంది ఆచూకీ తెలియలేదని సహాయ రక్షణ బృందాలు తెలియచేశాయి , రికార్డ్ స్థాయిలో వచ్చిన వరదల వల్ల అనేక నగరాలు ధ్వంసమయ్యాయి.**

ఎస్.ఎస్.డీ

**CEC-DELEGATES**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశంలో భారీ స్థాయిలో జరుగుతున్న ఎన్నికలలో వివిధ పార్శ్వాల గురించి చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఈ రోజు వివరించారు. ఎన్నికల నిర్వహణ సంస్థల్లో పనిచేసే 23 దేశాల ప్రతినిధులతో న్యూఢిల్లీలో ఈ

రోజు ఆయన మాట్లాడారు. దేశంలో జరుగుతున్న లోక్ సభ ఎన్నికలను పరిశీలించించేందుకు వీరు నిన్న భారత్ చేరుకున్నారు. ఈ ప్రతినిధులు అంతర్జాతీయ ఎన్నికల పర్యవేక్షకుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల కమిషన్ వీరిని ఆహ్వానించిందని, మహారాష్ట్ర, గోవా, గుజరాత్, కర్ణాటక మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్లలోని అనేక నియోజక వర్గాల ఎన్నికల సన్నాహాలను ఈ ప్రతినిధులు పర్యవేక్షిస్తారని ఆకాశవాణి విలేఖరి తెలియజేశారు. ఈ కార్యక్రమం ఈ నెల 9 తేదీన ముగుస్తుంది.

ఎస్.ఎస్.డీ

**CHHATTISGARH MAOISTS SURRENDER**

ఛత్తీస్ గఢ్ లోని దంతేవాడ జిల్లాలో ఈరోజు 35 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ముగ్గురిపై గతంలో రివార్డ్ కూడా ప్రకటించారు. దంతేవాడ పోలీసులు అమలు చేస్తున్న లోన్ వరతు కార్యక్రమానికి ప్రభావితమై దంతేవాడ పోలీస్ డిఐజి కమలోచన్ కశ్యప్ , CRPF సీనియర్ ఆఫీసర్లు, పోలీసుల ఎదుట ఈ మావోయిస్టులు లొంగిపోయారు. వీరందరూ బైరాం గఢ్ కాటే కళ్యాణ్ ప్రాంతాలలో ఉన్న మావోయిస్టు సంస్థ కమిటీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేవారు. నక్సలైట్ కార్యకలాపాలు , రోడ్ బ్లాక్ ల వంటి అసాంఘిక చర్యలలో నిందితులని పోలీసులు చెప్పారు. లొంగిపోయిన నక్సలైట్లకు ప్రభుత్వం లొంగుబాటు , పునరావాస పథకంలో ఒక్కొక్కరికి 25వేల రూపాయలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తుంది. ఇప్పటివరకు 796 మంది మావోయిస్టులు దంతేవాడ పోలీసులు చేపట్టిన లోన్ వరతు క్యాంపెయిన్ కింద లొంగిపోయి జన జీవన స్రవంతిలో చేరారు.

ఎస్.ఎస్.డీ

**IAF-POONCH**

జమ్మూ కాశ్మీర్లోని పూంఛ్ సెక్టార్లో నిన్న ఉగ్రవాదులతో ఎదురు కాల్పుల్లో అమరత్వం సాధించిన కార్పొరల్ విక్కీ పహాడే కుటుంబానికి, భారత వైమానిక దళం ఈరోజు ప్రగాఢ సంతపం తెలియజేస్తుంది. భారత వైమానిక దళ సిబ్బంది ప్రధాన అధికారి చౌదరి, భారత వైమానిక దళ సిబ్బంది దేశ సేవలో అత్యున్నత త్యాగం చేసిన కార్పొరల్ పహాడేకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నారని, తలవంచి నమస్కరిస్తున్నారని భారత వైమానిక దళం సామాజిక మాధ్యమాల్లో తెలియజేసింది.

**ఎస్.ఎస్.డీ**

**REV FSSAI PESTICIDES:**

ఆహార పదార్థాల్లో గరిష్ట స్థాయి పురుగుల మందు అవశేషాలకు సంబంధించి ప్రపంచంలోనే అత్యంత కఠిన నిబంధనలను భారత్ లో అమలు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రిస్క్ అంచనా ప్రకారం వివిధ రకాల ఆహార పదార్థాలకు వివిధ స్థాయిలను నిర్దేశిస్తామని వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ మూలికలు సుగంధద్రవ్యాల్లో 10 రెట్లు ఎక్కువగా పురుగుల మందుల అవశేషాలను అనుమతిస్తుందని మీడియాలో వచ్చిన కథనాలు అసత్యమని స్పష్టం చేస్తూ వ్యవసాయ మంత్రిత్వ శాఖ కేంద్ర క్రిమిసహారకాల బోర్డు రిజిస్ట్రేషన్ కమిటీ ద్వారా నియంత్రణ జరుపుతున్నామని చెప్పింది. 1968 క్రిమిసంహారకాల చట్టం కింద ఈ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ ఇచ్చిన సమాచారం ఆధారంగా భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ రిస్క్ అంచనా వేసి భారత జనాభా వినియోగం , వివిధ వయోవర్గాల ఆహార ఆరోగ్య సంబంధిత సమాచారం ప్రాతిపదికన సిఫారసులు చేస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. మనదేశంలో 295 క్రిమిసంహారక మందులను నమోదు చేయగా వాటిల్లో 139 పురుగుల మందులను సుగంధ ద్రవ్యాల్లో వినియోగిస్తారని ఈ ప్రకటనలో తెలియజేశారు. గరిష్ట అవశేషాల స్థాయి ఎప్పటికప్పుడు మారుతుంటుందని, తాజా శాస్త్రీయ సమాచారం

ఆధారంగా వాటిని నిర్దేశిస్తుంటామని భౌగోళిక ప్రమాణాలకు అనుగుణంగా వీటిని నియంత్రిస్తుంటామని, ఇందుకు సంబంధించి అసత్యాలు ప్రచారం చేయడం సరి కాదని వ్యవసాయ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. **( ఎస్.ఎస్.డీ)**

Etawah in Uttar Pradesh. He said that these parties tried to instigate people and spread lies during COVID period, while his government and scientists were trying hard to save each and every life. Etawah is hometown of Samajwadi Party Chief Akhilesh Yadav, The Prime Minister raised the issue of nepotism here and said that some families think that certain areas are their personal property but this is not going to happen this time. Mr. Modi will address another political rally in Sitapur in a short while before leading the road show in Ayodhya. He will perform Darshan and Pujan at Ram Lala temple prior to the road show. The two kilometre long road show will start in the evening from Sugreev Qila area and will culminate at Lata chowk. Senior BJP leader and Chief Minister of Uttarakhand, Pushkar Singh Dhami will also hold a road show in Badayun district today. Congress in-charge of Uttar Pradesh Avinash Pandey will also hold a rally in favour of party candidate in Kaushambi.  On the other hand Samajwadi party Chief Akhilesh Yadav addressed a political rally in Agra district.

ANDHRA PRADESH-AMIT SHAH: Union Home Minister and senior BJP leader Amit Shah participated in the election campaign at Dharmavaram in Hindupur Loksabha constituency in Andhra Pradesh this afternoon. Mr Shah said that it was under Prime Minister Narendra Modi's leadership that 80 crore people got free ration under PM-Garibh Kalyan Yojana and 50 crore people got five lakh rupees health insurance coverage under the Ayushman Bharat Scheme. He reminded the people that the COVID-19 vaccine was provided to 130 crore people in the country free of cost. He criticised the incumbent Chief Minister of Andhra Pradesh YS Jagan Mohan Reddy for neglecting development and failing to attract investments to the state. Mr Shah said that experienced leaders like Chandrababu Naidu who laid the foundation for Andhra Pradesh post-bifurcation must be elected to ensure holistic development of the State. He assured that the NDA government at the Centre will extend all possible support for completing the Polavaram and Handri Neeva Projects thereby bringing prosperity to farmers. He appealed to the public to vote for NDA to achieve the goal of Viksit Bharat by 2047.

CEC-DELEGATES: Chief Election Commissioner Rajiv Kumar today gave an overview to seventy-five international delegates of various facets of the gigantic election exercise in the world's largest democracy. Mr Kumar addressed the international visitors from Election Management Bodies of twenty-three countries in New Delhi this afternoon. The delegates arrived in India yesterday to witness the Lok Sabha elections. They are attending the International Election Visitors Programme of which the inaugural session was held today. Our correspondent reports that the Election Commission invited these